

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 1 ఆగష్టు 2024 10పేజీలు


## సొంతిల్లు అద్దెకిచ్చి..
# అద్దె ఇంటిలోకి



- డబుల్ బెడ్రూంలల్లో అక్రమం
- అర్హులకు దక్కని ఇల్లు
- అధికారులకు తప్పుదోవ పట్టించిన బ్రోకర్లు
- ఇప్పటికి ఖాళీగానే కొన్ని ఇండ్లు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

విశాలమైన భవన సముదాయాలు అందులో నివాస గృహాలు, బ్లాక్ ల మధ్య విశాలమైన రోడ్లు, ఇరువైపులా డ్రైనేజీలు, దారి పొడవునా పచ్చని చెట్లు ఇలా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆధునిక హంగులతో రూపుదిద్దు కున్నాయి. సిరిసిల్ల ఎమ్మెల్యే నాటి మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఎల్లారెడ్డిపేటలో 168, బొప్పాపూర్ లో 48, గొల్లపల్లిలో 48, వెంకటాపూర్, కోరుట్ల పేటలో 40 చొప్పున ఇండ్ల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు అందించారు. 2లో

## అక్రమ ఇసుక రవాణా నివారణకు పటిష్ట చర్యలు



- ఐబీ అతిథి గృహం ఆధునీకరణ పనులు నెల రోజులలో పూర్తి చేయాలి
- పెండింగ్ ధరణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి
- మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య మంథని**

మంథని మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని వెంకటాపూర్ ,అడవి సోమనపల్లి గ్రామాలలో (మిగతా 2లో)



## అసంపూర్తిగా డ్రైనేజీ పనులు..

-ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణంలో సుభాష్ నగర్ చౌరస్తా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంగా డ్రైనేజీ కోసం త్రవ్వి పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. దీని తో కూరగాయల మార్కెట్ సాగర్ రోడ్ కమాన్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు వాహనదారులకు వివిధ గ్రామాల నుంచి ప్రజలకు (మిగతా 2లో)

## మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా మనదే

- భూమిపై జీవరాశి మనుగడకు మొక్కలు నాటండి
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

2 లో






సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



కొండూరు రవీందర్ రావు
న్యాప్స్కాబ్ చైర్మన్,
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి॥ గంభీరావుపేట



పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 41 సం॥లుగా పోలిస్ శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన
మహమ్మద్ షబ్బీర్ అహ్మద్
గారికి ఇవే మా హృదయ పూర్వక శుభాకాంక్షలు. వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాము.

కుటుంబ సభ్యులు
మహమ్మద్ జాకీర్ అహ్మద్
మహమ్మద్ సమి అహ్మద్



మహమ్మద్ షబ్బీర్ అహ్మద్
ఏఆర్ఎస్సై కరీంనగర్







సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఏడబోయిన రత్నాకర్
బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు గంభీరావుపేట

# సొంతిల్లు అద్దెకిచ్చి..... అద్దె ఇంటిలోకి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

సకల వసతులతో నిర్మాణాలు పూర్తి చేయించి గ్రామీణ పేదలకు అందించారు. కానీ ఇందులో కొందరు మధ్యవర్తులు డబ్బులు తీసుకొని అధికారులను తప్పుదోవ పట్టించి అనర్హులకు ఇప్పించడంతో అర్హులైన పేదలకు దక్కకుండా కొన్ని ఇండ్లకు ఇప్పటికీ తాళం వేసి ఉండగా మరికొందరు అవే గదులను ఇండ్లు లేని పేదలకు అద్దెకిచ్చారు. దీంతో పలు మార్లు ఖాళీగా ఉన్న ఇండ్లు అద్దెకిచ్చిన ఇండ్ల వివరాలను అధికార దృష్టికి తీసుకెళ్లిన తూతు మంత్రం గా సర్వే చేసి ఖాళీగా ఉన్న ఇండ్లను ఇతరులకు ఇస్తామని హెచ్చరికతో పరిమితమవుతున్నారు. 5 గ్రామాల్లో 344 ఇండ్లలో సుమారు 25 మంది అనర్హులకు ఇండ్లు మంజూరైనట్లు తెలుస్తున్నది అవే ఇండ్లు ఖాళీగా ఉండి, కొందరు తమ ఇండ్లు అద్దెకిచ్చి మరో ఇల్లును అద్దెకు తీసుకొని ఉంటున్నారు. డబుల్ బెడ్రూం ఇంటిలో ఉండకపోవడానికి కారణాలపై ఆరా తీయగా తెలిసిన అక్రమాలు పలు రకాలుగా ఉన్నాయి.

**నామోషిగా కొందరు.... ఇండ్లుండి కొందరు...**

లిస్టులో తమ పేరు రావాలని అధికారుల చుట్టూ కాళ్ల వెళ్లా పడి తమ పరిస్థితిపై అధికారులకు విన్నవించుకుని అధికారులకు అర్జీ పెట్టుకున్నవారు కొందరైతే తమ పరపతి ఉపయోగించి కొందరు వ్యక్తులు బ్రోకర్లను పట్టుకొని కొందరు అనర్హులు కొంత సొమ్ము ముట్టజెప్పి అధికారులను తప్పుతోవ పట్టించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో చోటు సంపాదించిన వారు కొందరు. అడ్డదారిలో ఇల్లు దక్కించుకున్న వారు తాము అందులో ఉండటం నామోషీగా భావిస్తూ తాము తమ రూంకు వచ్చే అద్దెను మధ్యవర్తులకు డబ్బులు ఇచ్చినందుకు వడ్డీగా భావిస్తున్నారు కొందరు. దీనిపై ఎందుకు అందులో నివాసం ఉండడం లేదని పలువురు అడిగితే సదరు ఇండ్లు అక్రమ కార్యకలాపాల అడ్డగా ఉన్నాయని పొంతన లేని సాకును చెబుతూ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేసే మాటలు చెబుతున్నారని వాటిని నిజమైన అర్హులకు ఇవ్వాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు తాళం వేసిన ఇండ్ల గురించి ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా వచ్చి సర్వే చేసి చిన్న హెచ్చరిక చేసి వెలుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నెలల తరబడి ఖాళీగా ఉన్న ఇండ్లను గుర్తించి నిజమైన పేదలకందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణా నివారణకు పటిష్ట చర్యలు

*(మొదటి పేజి తరువాయి)*

ఉన్న ఇసుక రీచ్ లను, మంథని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, పురపాలక శాఖ కార్యాలయాన్ని, డిప్యూటీ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐబీ అతిథీ గృహాన్ని పరిశీలించారు. మంథని మండలంలోని ఇసుక రీచ్ ల వద్ద కట్టిన ట్రెంచ్ లను కలెక్టర్ పరిశీలించి అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయం ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, తహసిల్దార్ కార్యాలయం ఆధునికరణ కు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఐబి అతిథి గృహంలో రిన్నోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ పనులు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించారు. రాష్ట్ర ఐటీ మంత్రి గారి సూచనల మేరకు మంథని పట్టణంలో నూతన పురపాలక కార్యాలయం, వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్, డంపింగ్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు డి.టి.సి.పి (డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ %d% కంట్రీ ప్లానింగ్) నుంచి త్వరితగతిన సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనీఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రమా దేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమాన్ నాయక్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా మనదే

**సూర్య-గోదావరిఖని:**

కాలుష్యపు కారకాలు విజృంభిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఉష్ణోగ్రతలు భరించలేకుండా పెరిగిపోతుండడం, ఊహాతీతమైన ప్రకృతి విలయాలకు సంకేతాలను నిత్యం మనం గమనిస్తూనే ఉన్నామని ఇటువంటి పరిస్థితుల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ గుర్తు చేశారు. ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వం ిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇక్కడి కమిషనరేట్ కార్యా లయ ఆవరణలో కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి సీపీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాల్సిన సమయం వచ్చిందని, కృత్రి మ వాతావరణంలో, కాలుష్యపు కోరల్లో నిరంతరం అష్ట కష్టాలు పడుతూ అనారోగ్యాలతో ప్రజలతోపాటు భూమిపై ఉన్న ప్రతి జీవరాశి ఇబ్బందులకు గురికావడమే కాకుండా జీవరాశి ఉనికికే ప్రశ్నార్థకంగా ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ సంరక్షణను ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా తీసుకొని ముందుకు వెళితేనే భవిష్యత్తులో మానవ మనుగడకు ప్రమాదం ఉండదని, పచ్చదనాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారానే భూమిపై జీవరాశి మనుగడ సాదిస్తుందని వివరి ంచారు. మొక్కుబడిగా మొక్కలు నాటి వాటి సంరక్షణను గాలికి వదిలేస్తే ప్రకృతి కూడా మనల్ని గాలికి వదిలేసే ప్రమాదం ఉందని హెచ్చ రించారు. జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సీపీ శ్రీనివాస్ కోరారు. భూమిపై నివసిస్తున్న సమస్త జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వర్షాలు సకాలంలో కురవాలన్నా, నిత్యం పెరిగిపోతున్న కాలుష్యపు కోరల నుండి భూమిని రక్షించాలన్నా చెట్లు నాటడం ఒక్కటే మార్గమని అన్నారు. మనల్ని మనం కాపాడుకోవడం తో పాటు భావితరాలను సైతం కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటీ వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ అదనపు డీసీపీ(అడ్మిన్) సి.రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఏసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్ తుపార్టు పలువురు సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలగందుల గ్రామంలో హైమస్ లైట్స్ ఓపెన్ జిమ్ కు భూమి పూజ

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని ఎల గందుల గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన ఓపెన్ జిమ్, హైమస్ లైట్స్ పనులకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుండ మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరె మల్లేశం, మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య, పలు గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, ఓరుగంటి చంద్రయ్య, ఆవడగోని శ్రీనివాస్, బత్తిని గణేష్, పట్టెం లక్ష్మీనారాయణ ,జెట్టి సత్యనారాయణ, జంగిలి రమేష్, మాజీ సర్పంచ్ రాజు, కోడూరి శ్రీనివాస్, అమీర్ శెట్టి కనకయ్య, రాజా గౌడ్, పెంట శేఖర్, బోనాల అశోక్, శంకరయ్య, గిర్ర రమేష్, దావా ప్రభాకర్,మేడి శ్రీనివాస్,కార్యకర్తలు నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అసంపూర్తిగా డ్రైనేజీ పనులు..

*(మొదటి పేజి తరువాయి)*

విద్యార్థులకు విద్యార్థులకు ఇబ్బంది గా మారింది. ఈ రోడ్డు కమాన్ టు జెండా గత నెల రోజుల క్రిందట వర్షానికి రోడ్డు పై నీరు నిల్చడంతో స్థానిక అధికారులు సుభాష్ నగర్ మాల మలుపు వద్ద డ్రైనేజీ నిర్మాణం కోసం ఏర్పాటు చేసినప్పటికీ గుత్తేదారు స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా ఈ డ్రైనేజీ నిర్మాణం గురించి పట్టించు కపోవడంతో రాత్రిపూట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ శ్వేత హొటల్లో జరిగిన పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బందారు నరేందర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నరేందర్ అత్యుత్తమంగా పనిచేసి మంచి గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి, అధికారులు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నరేందర్ దంపతులను జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది నరేందర్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సిపిఓ కొమురయ్య, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరేందర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినీలకు పుస్తకాల పంపిణీ

**సూర్య, వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్ 54 వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏసిపి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు 420 ఫార్మెటివ్ అసైన్ మెంట్ బుక్కులు, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గొంగళ్ళ కుమార్ మాట్లాడుతూ కోవిడ్ సమయం నుండి నేటి వరకు 1192 రోజులుగా నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ట్రస్ట్ ను ఆశ్రయించిన వారికి లేదనకుండా దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ జన్మదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఇంకా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు నగుబోతు రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, నక్క వేణు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్, నక్క అశోక్, పాఠశాల సిబ్బంది యాదగిరి, కిషన్, బాలరాజు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# నేతన్నల పై కాంగ్రెస్ కు కనికరం లేదు... ఉపాధి చూపెట్టకుండా గోసపెడుతుంది..

## - గర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి / గంగాధర**

పవర్ లూమ్స్ నేత కార్మికుల కు పని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని , నేతన్నల కు ఉపాధి లేక , ఆకలిటితో అలమటిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చేస్తుందని , గర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికులు ఉపాధి కోసం ఆందోళన లు చేస్తున్న వారి సమస్యలు ప్రభుత్వం తమకు పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తుందని, నేతన్నలపై కాంగ్రెస్ కు కనికరం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఉపాధి కోసం గత కొన్ని రోజులుగా గంగాధర మండలం గ ర్షకుర్తి గ్రామ పవర్ లూమ్స్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష కు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, స్థానిక బిజెపి బిజెపి శ్రేణులు బుధవారం రోజున కార్మికుల కు సంఘీభావాన్ని, మద్దతు తెలియజేశారు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెల్లల కాలం గడిచిన నేత కార్మికులకు ఉపాధి అవకాశాలుచూ పెట్టలేకపోతునందుకు సిగ్గుపడలన్నారు. ముఖ్యంగా గర్షకుర్తి పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమలను నమ్ముకొని ఎంతో మంది నేత కార్మికులు, కుటుంబా లు జీవనం



కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో బతుకమ్మ చిరెలతో వస్త్ర పరిశ్రమ లకు ఆర్డర్ లు ఉండేవని, ప్రస్తుతం అలాంటి ఎ ఒక్క ఆర్డర్ లేకపోవడం తో ఉపాధి లేకకార్మికులు అల్లాడిపోతున్నాన్నారు. వస్త పరిశ్రమకు, కార్మికుల భవిష్యత్తు కోసం కాంగ్రెసు నేటి కి ఏ లాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గత ఐదు రోజులుగా నేత కార్మికులు ఇక్కడి ప్రాంతంలో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు. నేతన్నల బతుకులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన లేదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు . నేతన్నలకు ఉపాధి చూపెట్టకపోతే జీవితాలు గడవలేని పరిస్థితి ఉందన్నారు. ఉపాధి లేక ఆకలితో అలమటించి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు గతంలో ఇక్కడ జరిగాయని, మళ్లీ అలాంటి పరిస్థితి ఇక్కడ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ ర్షకుర్తి వస్త్ర పరిశ్రమకు ఆర్డర్స్ ఇవ్వాలని, నేత కార్మికులకు ఉపాధి చూపెట్టాలని, ఇక్కడి ప్రాంతంలో నేత కార్మికులకు భరోసా కల్పించి ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గర్షకుర్తి పవర్లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిజెపి అండగా ఉంటుందని ఆయన తెలిపారు.లిఈ కార్యక్రవ ంలోలి పద్మశాలి అధ్యక్షుడు కొత్తపెల్లి వాసాల రమేష్ గారు, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల ఆధ్యక్షులు కోల అశోక్, జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకట్ రమణారెడ్డి గారు, జిల్లా కార్యవర్గ సభ్యుల శ్రీపతి చంద్రశేఖర్, మాజీ సర్పంచి కమటం రాయ మల్లు, చేనేత సెల్ జిల్లా కో కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్,సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ ఆకుల మనోహర్ పటేల్, మండల ఉపాధ్యక్షులు వోద్నాల రాజు, మండల కార్యదర్శి దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్ దళిత మోర్చా మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు చిందం ఆంజనేయులు సదాల భాస్కర్ దాసరి రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యానికి మార్షల్ ఆర్ట్స్ దోహదం

## - ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి

## - రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రస్తుత కాలంలో విద్యార్థుల ఆత్మ స్థైర్యానికి ఆత్మవిశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్ లాంటి కుంగ్ ఫూ, కరాటే క్రీడలు ఎంతగానో దోహద పడతా యని తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యులు, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆగస్టు 25న కరీంనగర్ లో నిర్వహించనున్న రెండవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ , కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మార్షల్ ఆర్ట్స్ కు తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ కంచుకోట అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక్కడి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయస్థాయిలో దేశం గర్వపడేలా పతకాలు సాధించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారన్నారు. కుంగ్ ఫూ లో రెండవసారి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్న శ్రీనివాసు ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల అధినేత గోవిందవరం కృష్ణ మాట్లాడుతూ కళాశాలలో రెండోసారి పోటీలను అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించినవారు చాలామంది ఉన్నారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు, చార్టెడ్ అకౌంటెంట్ నిరంజన చారి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఒలంపిక్ సంఘం నుంచి సహాయ సహకారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పోటీల కన్వీనర్ ఎలగందుల శ్రీనివాస్, కుంగ్ ఫూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాంద్రాల లింగమూర్తి, ఉపాధ్యక్షులు సిహెచ్ రాజేందర్, కోడూరి శేఖర్, సిలివేరి మహేందర్, జగన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# మాల మహానాడు పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగే సామాజిక చైతన్య దీక్షలు పోస్టర్ ను బుధవారం హుజురాబాద్ పట్టణం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాళ్ల వెంకన్న, మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, ముద్దమాల లక్ష్మి, పసుల స్వామి, వేముల పుష్పలత, సొల్లు సునీత, కొంద్ర మమత, జక్కుల బాబు, గూడ కిష్టయ్య, జూపాక శ్రీను, కోడెం నర్సింగ్, సందెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ చేసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

## - బిసి యునైటెడ్ పోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది కుల గణన, బీసీ 42% రిజర్వేషన్ పెంపుపై...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను అయోమయంలోకి గురిచేసి గత చరిత్రనే పునరావృత్తం చెయ్యాలని చూస్తున్నారని బిసి యునైటెడ్ పోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే కాంగ్రెస్ పార్టీ చూస్తుంది.అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీలను పూర్తిగా విస్మరించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి బీసీలను మోసం చేయాలి అనే ప్రయత్నం చేస్తుంది.ఇప్పుడు ఆగమేఘాల మీద కుల గణన చేయకుండా బిసి రిజర్వేషన్ నలభై రెండు శాతం పెంచకుండా ఎన్నికలు నిర్వహించడం ద్వారా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరగబోతుంది అని అన్నారు.ఇప్పటికైనా బీసీ సమజమా మేల్కొని ఈ ప్రభుత్వం పైన ఐక్య పోరాటం చేస్తేనే బీసీలకు రావలసిన రిజర్వేషన్ సాధించుకోగలం.ప్రభుత్వం అతి ఉత్సాహంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోయి బీసీలను మోసం చేయాలని కుట్ర చేస్తే ఈ బీసీ సమాజం చేతిలో ప్రభుత్వం మాడి మసి అయిపోయింది అని బిసి యునైటెడ్ పోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లను లబ్దిదారులకు స్వాధీనం చేయాలి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి, ఆర్నకొండలలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని ఆర్నకొండలో పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ తో కలిసి బుధవారం ఆర్నకొండ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.ల బ్ధిదారులకు నంబర్లు కూడా కేటాయించబడ్డ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేవలం కరెంట్ కనెక్షన్ నల్లా కనెక్షన్ ఇప్పించకపోవడం వలన లబ్ధిదారులు అందులో నివాసం ఉండలేకపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణము స్పందించి ఆర్నకొండలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని అదేవిధంగా చొప్పదండిలో నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో నిరుపేద డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షాన భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతుందని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, బీజేపీ జిల్లా కార్యదర్శి చెపురి సత్యనారాయణ, మొగిలి సారయ్య, గొల్ల గట్టయ్య,చిల్లా శ్రావణ,బైరగోని కిట్టుగౌడ్, మొగిలి మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలి

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

## - గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**సూర్య కొత్తపల్లి**



ప్రపంచ క్రీడల్లో హాకికి ప్రత్యేక గుర్తింపు ఉందని, చాలా సాధన అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థికి ప్రశంసా పత్రము రావడంపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం దేశంలో మేజర్ ధ్యాన్చాంద్ చాలా కృషి చేసారని, వారు అందించిన తోడ్పాటు చాలా అమూల్యమైనదని చెప్పారు. ప్రస్తూత పోటీ ప్రపంచంలో హాకికి చాలా డిమాండ్ ఉన్నదని ఎందుకంటే ఈ క్రీడలో వివిధ రకాల సూచనలు ఉంటాయని చెప్పారు. ఈ క్రీడలో పాల్గొనే వారికి చాలా మేధస్సు ఉంటుందని, విషయ పరిజ్ఞానం పెంపెందించుకునే అవకాశం చాలా ఉంటుందని చెప్పారు.హాకీ క్రీడ ద్వారా శరీరం అంతయు చాలా బాగా ఉంటుందని, క్రీడ ఆడే శక్తి సామర్థం చాలా గొప్పగా పెరుగుతుందని అభిప్రా యపడ్డారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చాలా రకాలుగా ప్రోత్సహం అందించాలని కోరారు. ఈ క్రమంలో ఈ నెల 16 నుండి 20వ తేది వరకు కేరళా లోని కొల్లం ప్రాంతంలో నిర్వహించినటువంటి జూనియర్ హాకీ పోటీలలో పాఠశాలకు చెందిన టి. శశాంక్, 10వ తరగతి అధ్భుతంగా ఆడి ప్రేక్షకుల మన్ననలను పొందడమే కాకుండా టీమ్ సభ్యుల్లో ఒకడైన అతనికి కాంస్య పతకాన్ని ప్రదానం చేయడమే కాకుండా మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్ర ˇమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, కోచ్లు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# చింతకుంట, చామనపల్లిలలో విద్యుత్ అధికారుల పొలంబాట

**సూర్య కొత్తపల్లి**

కొత్తపెల్లి మండలం చింతకుంట గ్రామం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామాలలో విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు .ఈ సందర్భంగా పొలంబాటలో భాగంగా రైతులకు విద్యుత్ సరఫరా ఏ విధంగా అందుతుంది వ్యవసాయ బావులకు బోర్లకు కెపాసిటర్ పెట్టడం వల్ల ఉపయోగాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు .చామనపల్లిలో రైతు గాదె తిరుపతి రెడ్డి చింతకుంట గ్రామంలో వనపర్తి శంకరయ్య వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి కెపాసిటర్ బిగించిన తర్వాత ఏ విధంగా ఉందో పరిశీలించారు. బిగించిన తర్వాత టు ఏఎంపిఎస్ కరెంటు తగ్గింది మరియు 20 ఓట్స్ పెరిగిందని అలాగే మోటర్ పైప్ నుండి ఎక్కువ స్పీడ్ తో నీరు పోస్తున్నాయని తెలిపారు. కెపాసిటర్లు రైతులు విధిగా బిగించాలని టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఇ గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏ డి ఈ కొలుపుల రాజు ఏఈ నరేష్ విద్యుత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# డిఇఓపై జిల్లా కలెక్టర్‌కు ఎస్టియు ఫిర్యాదు

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ మొండి వైఖరి వల్ల జిల్లాలోని ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని డి ఇ ఓ ను తన మాతృ సంస్థ డైట్ కరీంనగర్ కు వెంటనే బదిలీకి సిఫారసు చేయాలని కోరుతూ స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరి కిరణ్ బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు.ఇటీవల జరిగిన బదిలీల్లో స్పౌజ్ కేటగిరి లో కొంతమంది ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా తమ స్పౌజ్ స్థానం నుంచి కాకుండా తమకు నచ్చిన స్థానాలకు ఆప్షన్స్ ఇచ్చి పలు అక్రమాలకు పాల్పడ్డారంటూ జూలై 1న డీఈవోకి ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ కి ఎస్ టి యు నాయకులు ఫిర్యాదు చేశారు. అలాగే గతంలో డీఈఓ పై వివిధ పత్రికలలో వచ్చిన అక్రమాలు, అవినీతిపై విద్యాశాఖేతర ఉన్నత స్థాయి అధికారి చేత పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు.ఒక డైట్ లెక్చరర్ అయ్యుండిగత 15 సంవత్సరాలుగా ఎఫ్ఏసి బాధ్యతల పేరుతో డిప్యూటీ ఈవో గా, డీఈవోగా తన మాతృవృత్తికి అన్యాయం చేస్తున్నారని అన్నారు.జగిత్యాల డీఈవో గా 4 సంవత్సరాల 8 నెలలకు పైగా ఒకే స్థానంలో పనిచేయడం వల్ల ఉపాధ్యాయుల పట్ల నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు.ఓరల్ డిప్యుటేషన్ ల పేరుతో పలువురు ఎంఈవోలు అధికార దుర్వినియోగం చేస్తూ కాంప్లెక్స్ , మండలాలు దాటి వారికి నచ్చిన ఉపాధ్యాయులకు పట్టణప్రాంతాల్లో డిప్యూటేషన్లు ఇస్తున్నారని అన్నారు.ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పదోన్నతుల్లో డీఎస్సీ 96 చెందిన కొంతమంది ఎస్ జీ టి ఉపాధ్యాయులను కాదని కేవలం ఇద్దరికీ మాత్రమే పదోన్నతులు కల్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. బదిలీలు పదోన్నతుల్లో కిందిస్థాయి వరకు ఉపాధ్యాయులకు సమాచారం చేరవేయడంలో జరిగిన డీఈఓ నిర్లక్ష్యం అలసత్వం తో చాలామంది ఉపాధ్యాయులు నష్టపోయారని వారి నిరంకుశ విధానం ఉపాధ్యాయులకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్నదని అన్నారు.తనకు ఇష్టం వచ్చిన రీతిలో ఉత్తర్వులు విడుదల చేస్తూ తనకు నచ్చిన వారికి ఒకరకంగా నచ్చని వారికి ఒకరకంగా అన్వయిస్తూ పలు అక్రమాలు చేస్తున్నారని గతంలో డిఇఓ పై గత కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా కూడా ఏలాంటి చర్య తీసుకోనందున నూతనంగా వచ్చిన కలెక్టర్ కి మళ్లీ ఫిర్యాదు చేశారు. వెంటనే ఆ డీఈఓ ను తన మాతృ స్థానమైనటువంటి డైట్ కరీంనగర్ కి బదిలీ చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు..

## తండ్రి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

సూర్య ఎండపల్లి



తండ్రి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్లు వితరణ చేసి గొప్ప మనసును చాటుకున్నారు మండలంలోని గోడిసెల పేట గ్రామంలో కీర్తిశేషులు ముస్కుగోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల వైస్ ఎంపీపీ ముస్కు కవితా దేవేందర్ రెడ్డి , ప్రాథమిక పాఠశాలకు 2 ఫ్యాన్లను వితరణ జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ తడవేణి భాగ్యలక్ష్మి గంగయ్య, ప్రదానోపాద్యాయులు పద్మనాభం, ఉపాధ్యాయులు స్రవంతి, వెంకటస్వామి, ప్రవళిక గ్రామ కార్యదర్శి ఎండి హఫీజ్, అంగన్వాడీ టీచర్ చిన్నక్క ,పాఠశాల సిబ్బంది, జెల్ల శ్రీనివాస్ మెరుగు మహేందర్, బుర్రగడ్డ రమేష్, సంద కన్నయ్య, పాల్గొన్నారు .అనంతరం అడిగిన వెంటనే ఫ్యాన్లు బహుకరించినందుకు ప్రదానో పాద్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, మాజీ ఎంపిటిసి వైస్ ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపినారు.

## దేవాలయాల వద్దకువెళ్లేందుకు తాత్కాలిక రోడ్డుఏర్పాటు

సూర్య కోరుట్ల



పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారు ,ఐజేతల పోచమ్మ పెద్దమ్మ ఆలయాలకు బోనాలతో మొక్కులు తీర్చడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాగులో తాత్కాలిక రోడ్డును మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ , వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ లు బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన వాగులో గల పెద్దగుండు వద్ద పట్టణంలోని గల దేవాలయాలకు రోడ్డుకు మరమత్తులు నిర్వహించి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి రోడ్డు గత 15 రోజుల నుండి వర్షాలు కురవడంతో వాగులోకి వడద రావడంతో ఇట్టి రోడ్డు చెదిరి పోవడం జరిగినది .పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో రావడంద్వారా అత్యవసరంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావుదృష్టికి అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్‌ల దృష్టికి తీసుకు పోవడంతో వెంటనేస్పందించి మున్సిపల్ ద్వారా తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసి పట్టణంలోని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చొరవ చూపిన ఒదుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కౌన్సిలర్ తెలిపారు.

## ఆధార్ సేవలు విద్యార్థులు వినియోగించుకోవాలి

-ఎంఈఓ ఎం.గంగాధర్

సూర్య రాయికల్



రాయికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంఈఓ ఎం.గంగాధర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆధార్ ప్రత్యేక శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని,ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాఘవులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నర్సయ్య, ఉపాధ్యాయులు రాజారెడ్డి,శ్రీనివాస్,రమేష్, గంగ రాజం,ఆపరేటర్ రఘుపతి పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థికాభివృద్ధికి చేయూత

- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

సూర్య జగిత్యాల



ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తిపథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తామని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాయంలో మెప్మా వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల తో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం 'మహిళ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా శక్తిమంతులు చేయడమే "మహిళా శక్తి" పథకం ముఖ్య ఉద్దేశమని, మహిళా శక్తి పథకాన్ని పట్టణంలో విజయవంతంగా అమలు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు.

## కాంగ్రెస్ పాలనలో కష్టాలే

-మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత

సూర్య జగిత్యాల



కాంగ్రెస్ సర్కారు పాలనలో కష్టాలు తప్ప మరేం లేవని,ఏ ఒక్కటి సక్రమంగా లేదని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో వరి నాట్లు వేస్తున్న రైతులను బుధవారం కలిసి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. నిరంతరాయంగా విద్యుత్ అందుతోందా రుణ మాఫీ జరిగిందా అని మహిళా రైతులను ప్రశ్నించారు.కేసీఆర్ హయంలోనే నిరంతరాయంగా కరెంటు నీళ్లకు ఎలాంటి కష్టం లేకుండా ఉండేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ కూడా సక్రమంగా అవ్వలేదని వాపోయారు. 4000 పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు తమకు పెన్షన్ అందలేదని తెలిపారు కేసీఆర్ సర్కారు బాగుందా,రేవంత్ సర్కారు బాగుందా అంటూ రైతులను అడుగగా అమ్మ లాంటి కేసీఆర్ పాలననే మళ్ళీ రావాలని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ,మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ,మాజీ పాక్స్ చైర్మన్ సత్యం రావు, కథలాపూర్ మాజీ ఏ ఎం సి చైర్మన్ నాగేశ్వర్ రావు,నాయకులు తెలు రాజు,అత్తినేని నరేష్, లింగారెడ్డి, రాజీరెడ్డి,అలిం,వెంకటేష్,రమేష్,రాజ్ కుమార్,రవి,రాంబాబు,రమేష్,శేఖర్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## శానిటేషన్ ఇప్పటికప్పుడు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
- మిషన్ భగీరథ పంపు హౌస్ పరిశీలన

సూర్య ఇబ్రహీంపట్నం



గ్రామంలో నిల్వ ఉన్న డ్రైనేజీ మురుగు నీరు శుభ్ర పరచాలని శానిటేషన్ ఇప్పటకప్పుడు నిర్వహిం చాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామంలో డెంగ్యూ ప్రభావిత ప్రాంతా ల్లో డ్రైనేజీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేసినారు.బుధవారం రోజున కలెక్టరేట్ డబ్బ గ్రామంలో శానిటేషన్ పరిశీలించారు. అనంతరం గ్రామంలో పలు ఇండ్లలో తిరిగి గ్రామస్తులునీ ఆశ వర్కర్లు వస్తున్నారా లేదా సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో డంపింగ్ యార్డ్ ను పరిశీలించి గ్రామంలో చెత్త తడి చెత్త పొడి చెత్త సేకరిస్తున్నారా అని తెలుసుకున్నారు.డబ్బ గ్రామంలో మిషన్ భగీరథ పంపు హౌస్ అకస్మికగా పరిశీలించారు. నీరుని ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేస్తున్నారా ఎన్ని దశలో వాటర్ శుభ్రపరుస్తున్నారు , నీటి యొక్క లేబోటరి పరిశీలించి ఎన్ని పరీక్షలు చేస్తున్నారని ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు నీటిని పలు దశల్లో ఫిల్టర్ చేయాలని నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఆర్డివో శ్రీనివాస్, డిప్యూటీ టీమ్ హెచ్ ఓ శ్రీనివాస్, ఎమ్మార్వో ఎంపీడీవో , ఎంపీ ఓ, మిషన్ భగీరథ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్య రాయికల్



పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వేస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ షఫీ యుద్దీన్ అన్నారు.రాయికల్ మండలం ఇటిక్యాల గడి ఆవరణలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పొదుపు పథకాలకు సంబంధించిన అకౌంట్లు, పాలసీల గురించి పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ మహేష్,స్థానిక బిపిఎం విక్రమ్,రాయికల్ మండల బిపిఎం లు,గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్,గ్రామ పెద్దలు నాయకులు,యువకులు, అంగన్వాడి టీచర్స్,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు,తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా గాంధీ విగ్రహానికి పాత్రికేయుల వినతి పత్రం

సూర్య జగిత్యాల



ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల పాత్రికేయులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బుధవారం జగిత్యాల పట్టణంలోని పాత బస్ స్టాండ్ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అర్బన్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా దక్కాల్సిన ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎంతోమంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలు సమర్పించి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వపరంగా ఇంతవరకు ఏ ఒక్క జర్నలిస్టుకు కూడా ఇళ్ల స్థలాలను కేటాయించలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని ఇప్పటికైనా ఇందిరమ్మ రాజ్యంలో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 1 ఆగష్టు 2024




# పాఠశాలల్లో నీరు నిల్వ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేపట్టాలి

## -పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన
## -మంథని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య మంథని**



వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవి సోమనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, వెంకటాపూర్ గ్రామంలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల లను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియా ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని,పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అడవి సోమనపల్లి పాఠశాలలో కాంపౌండ్ వాల్ గేట్ ఏర్పాటు చేయాలని, కోతుల సమస్య నివారణ కోసం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆరెంద జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో కూలిపోయే స్థితిలో ఉన్న పాత ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఎంపీడీవో పూర్ణచందర్ రావు ,పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ కె నవీన్, అసిస్టెంట్ ఇంజనీర్ అనుదీప్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు ఘన సన్మానం

**సూర్య-గోదావరిఖని:**



పోలీసు శాఖలో సుదీర్ఘంగా విశేషమైన సేవల అందించి పదవి విరమణ పొందిన పోలీసులను వారి కుటుంబ సభ్యులతో పాటు బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్లు ఎం.రాజేంద్ర ప్రసాద్, దత్తు ప్రసాద్ శర్మ, అబ్దుల్ సత్తార్ పోలీసు శాఖలో 1981 ఆ ప్రాంతంలో కానిస్టేబుళ్ళు గా చేరి అంచలంచలుగా సర్వీస్ లో రాణించి ఎస్సైగా పదవీ విరమణ పొందడం పట్ల సీపీ సంతోషం వ్యక్తం చేస్తూ వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ పొందిన పోలీసులకు ఏటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న నేరుగా తన వద్దకు వచ్చి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. డిపార్ట్మెంట్ నుండి వచ్చే ప్రయోజనాలను త్వరితగతిన అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పదవి విరమణ పొందిన పోలీసు అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటికి సీపీ దగ్గరుండి సాగనంపడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఏసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్రసేనారెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంభానికి స్నేహితుల చేయూత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన దాసరి శివాజీ ఏడాది క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందగా మృతిని కుటుంభానికి చిన్ననాటి స్నేహితులు బాసటగా నిలిచి చేయూతనిచ్చారు. శివాజీ 10వ తరగతి చదువుకున్న నాటి తోటి విధ్యార్థులు అప్పన్నపేటకు చెందిన వారు రూ. 20వేలు, బ్రాహ్మణపల్లి వాసులు రూ. 25 వేలు జమ చేశారు. రూ. 45వేలు శివాజీ కూతురు పేరిట పిక్స్ డిపాజిట్ చేసి బుధ వారం కుటుంబ సభ్యులకు అందించారు. చేయూత అందించిన వారిలో అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి మిత్రులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిని పలువురు అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని ఆపదలో ఉన్న వారికి తోటివారు సహాయ పడాలని సూచించారు.

# గొర్రె కాపరుల హక్కుల కోసం పనిచేయాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



గొర్రె కాపరుల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం పనిచేయాలని గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ఆ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. సంఘం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ అధ్యక్షులుగా నియామకమైన సలేంద్ర రాములు యాదవ్ ను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని రాములు యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల అధ్యక్షులు దాడి చంద్రమొగిలి, ఆముల భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మన్, నాయకులు నర్ల అంజయ్య, పర్శ సమ్మయ్య, పెగడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా మహిళా పాఠశాలలో ఉద్యోగాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు ఉద్యోగస్తులను నియమించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.పాఠశాలలో అసిస్టెంట్ కుక్,డై వాచ్మెన్ ఉమెన్ అదేవిధంగా మల్యాల మోడల్ స్కూల్ హాస్టల్ నం దు అసిస్టెంట్ కుక్ మొత్తం (3) పోస్టులకు గాను అర్హత గల అభ్యర్థుల నుంఒ తేది 1/8/24 నుండి 3/8/24 వరకు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు దరఖాస్తులు స్వీకరించబడునని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. అసిస్టెంట్ కుక్ ఎస్సీ ఉమెన్, . మోడల్ స్కూల్లో అసిస్టెంట్ కుక్ కోసం ఓసి ఉమెన్ , కస్తూర్బా పాఠశాలలో డై వాచ్ ఉమెన్ కోసం ఓ సి ఉమెన్ లు పదవ తరగతి పాసై 25 నుంచి 55 లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కులము, నివాసము, ఆధార్ కార్డు, స్టడీ, ఎస్ఎస్-ఎస్సి సర్టిఫికెట్లతో కస్తూర్బా బాలికల పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు.

# సుందరం ఫౌండేషన్ ద్వారా పలు పేద కుటుంబాలకు సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్ కు చెందిన కామెర లక్ష్మయ్యకు చెందిన ఇళ్ళు ఇటీవల కాలిపోయినప్పుడు అతను దాచుకున్న దాదాపు రూ.13000/- లు కూడా కాలిబూడిదయ్యాయి. కాగా కాలిపోయిన నోట్లను సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తన స్వంత ఖర్చులతో హైదరాబాద్ లోని ఆర్.బి.ఐ బ్యాంకుకు వెళ్లి నోట్లు మార్పించాడు. కమాన్ పూర్ మండల తహసీల్దార్ ఎండీ.ఆరిపోద్దీన్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు అదనంగా రూ.7000/- కలిపి మొత్తం రూ.20,000/- సుందరం ఫౌండేషన్ తరుపున బోనాల వెంకటస్వామి అందజేశారు. అలాగే సిద్దిపల్లె గ్రామపంచాయతి పరిధిలోని శాలపల్లెకు చెందిన సజ్జనపు రాజనందం ఇటీవల మరణించిగా సదరు బాధిత కుటుంబానికి 25కిలోల బియ్యం, కమాన్ పూర్ కు చెందిన మార్త సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, సదరు బాధితున్ని పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు రూ.2 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, టెక్కం కుమార్, రాధారపు వెంకటేష్, ఎదురుగట్టు సతీష్, బోయిని సంతు, కామెర శంకర్, రాధారపు సది, సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 9న ఎమ్మార్పీఎస్ ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఆగష్టు 9న ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి దుర్గ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఢిల్లీలో మాదిగల మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా నుండి మాదిగలు, విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలమని చెప్పిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కాలయాపన లేకుండా తక్షణమే వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని చేపట్టే మహా ధర్నాకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో మాదిగలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి లక్ష్మన్, పెద్దపల్లి నియోజక వర్గ ఇంచార్జి పెర్క నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఆటో ఉద్యమాన్ని ఆపలేరు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఏది ఏమైనా హైదరాబాద్ చేరు కుంటాం అసెంబ్లీకి వినతి పత్రం ఇచ్చి తీరుతాం...ఆటో హక్కులను సాధిస్తాం...కమాన్ పూర్ మండల్ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ నాయకులు బుధవారం శపదం చేసారు. తమను అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసారని ఆరోపించారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మట్ట నరసయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ కాసరవి, వైస్ ప్రెసిడెంట్ పోల్దాస్ సంపతి, ప్రధాన కార్యదర్శి మేడ తిరుపతి, క్యాషియర్ జంగపల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులు సుంచు శీను, పటాన్, అఫ్జల్, ఎండి ముజ్జు, కందుల నర్సింగం, మానవ ఓదెలు, భోగి శ్రీహరి, పెనుగొండ సతీష్,డి శంకర్, సుంకిత ప్రతాప్,కేసేటి రమేష్,ఎండి అమీర్ ఖాన్, రెబల్ రమేష్, ఎండి కాజా, ఎండి తాజ్ బాబా, మేరు శ్రీనివాసు, సాగర్ల సాగర్, ఆడెపు శేఖర్,మనకు మల్లేష్, ఆడపు సారయ్య, సంగీత సదానందం, భోగి రమేష్,లడ్డు శ్రీనివాస్,బుక్క శ్రీధర్ ఆందోళనలో పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపీడీఓగా మునిగంటి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ఇంచార్జి ఎంపీడీఓ గా మండల పర్యవేక్షణ అధికారి మునిగంటి.సురేష్ను నియమిస్తూ జడ్పీ సీఈఓ కాకరల. నరేందర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆయనకు బాధ్యతలు అప్పగించారు.

# పాఠశాల రహదారి మరమ్మతులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని చీకురాయి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీఓ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లే రహదారి బురదమయం కావడంతో ఎంపీడీవో ట్రాక్టర్ సహాయంతో చదును చేసి చిప్స్ పోయించారు. ఆయన వెంట జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల విద్యాధికారి సురేందర్ పంచాయతీ కార్యదర్శి శైలజ ఉన్నారు.

# పోలీసు అధికారులకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ కమీషనరేట్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సై లు మహమ్మద్ వహీద్ పాషా, సయ్యద్ అబ్దుల్ ముకీద్ ,మహమ్మద్ షబ్బీర్, ఎస్ రవీందర్ కుమార్ సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి బుధవారంనాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు.ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్నఅధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమీషనర్ గారి చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ,రిజర్వు ఇన్స్పెక్టర్ రజినీకాంత్ (అడ్మిన్) రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## (టాస్)నందు పదవ తరగతి, ఇంటర్ మీడియట్ కు అడ్మిషన్ నోటిఫికేషన్

**సూర్య కొత్తపల్లి**



రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లి చదువుకోలేని వారు, చదువు మధ్యలో పాఠశాల మానేసినవారు, (డ్రాప్ అవుట్ అయినవారు )స్టడీ సర్టిఫికెట్ లేదా జనన ధ్రువీకరణ పత్రం ధ్వారా పదవ తరగతి యందు అడ్మిషన్ పొందవచ్చునని, గతంలో పదవతరగతి పాస్ అయివుండి రెగ్యులర్ గా చదువుకోలేని వారికోసం ఓపెన్ ఇంటర్ మరో మంచి అవకాశమని కేవలం ఐదు సబ్జెక్టులు పరీక్షలు రాయడం ధ్వారా ఇంటర్ పూర్తి చేసుకోవచ్చునని, ఇట్టి అడ్మిషన్లు ఆగస్టు ఎనిమిదవ తేదీనుండి సెప్టెంబర్ పదవ తేదీ వరకు జరుగునని, అడ్మిషన్ పొందినవారికి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అక్టోబర్ నెలనుండి ప్రతి ఆదివారం కాంటాక్ట్ క్లాసులు నిర్వహిస్తారని పాఠశాల ఏ. ఐ.కో-ఆర్డినేటర్ ఎలుగం మహేశ్వర్ తెలియజేశారు, మరిన్ని వివరాలకు కొత్తపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని, లేదా 9492459884 కి ఫోన్ చేసి తెలుసుకోవాలని తెలియజేశారు.

## బీజేపీ నాయకుడు మృతి: జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి నివాళులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల రూరల్ బిజెపి శాఖ ఉపాధ్యక్షులు వెదురుగట్టకు చెందిన జిల్లాల శంకరయ్య (52) రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందారు. కాగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి శంకరయ్య ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ శంకరయ్య అకాల మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణారెడ్డి వెంట చొప్పదండి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జుంగొని తిరుపతి గౌడ్, మండల ఉపాధ్యక్షులు బద్దేనపెల్లి తిరుపతి, మాజి సర్పంచ్ గుంట రవి, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణారెడ్డి, అంజయ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బదిలీ అయిన కొలిమికుంట కార్యదర్శికి సన్మానం

**సూర్య, చొప్పదండి**

కొలిమికుంట గ్రామ సెక్రటరీ ప్రవళిక బదిలీ పైన వెళ్తున్న సందర్భంగా ఆమెను శాలువా మెమోంటో ,స్వీట్ల తో తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఇక్కడ పని చేస్తున్నారని, ప్రజల తో మమేకమై ప్రజా ప్రతినిధులు,ప్రజల అధికారుల సమన్వయం తో పని చేశారని అన్నారు.అనంతరం కొత్తగా వచ్చిన సెక్రటరీ లీల దేవి నీ కూడా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ లీల దేవి,తాజా మాజీ ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, మాజీ సర్పంచ్ లు నేరుమాట్ల మల్లేశం, చొక్కల్ల కనకయ్య, ప్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య వార్డ్ సభ్యులు మల్యాల మహేందర్,ఆకుల సురేష్, పోగుల రమేష్ నాయకులు తాళ్ళపల్లి తిరుపతి, సత్తు మోహన్, ఎగోళ్ళపు రాజు, చొక్కల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.





## ఆర్టీసీ కరీంనగర్ - 1, 2 డిపోలలో ఉద్యోగుల పదవీ విరమణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ - 2 డిపోలో ఈ రోజు వివిధ విభాగాలకు చెందిన ఏడుగురు (7) ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమము ఘనంగా నిర్వహించడము జరిగింది. పదవీ విరమణపొందిన వారిలో ఉమాశంకర్... లీడింగ్ హ్యాండ్, ఎన్.ఎన్. చారి... కోచ్బిల్డర్, కె. శంకరయ్య.... కండక్టర్, డి. సత్తయ్య ....కండక్టర్, ఎం.ఎ. రాజు... కండక్టర్, పి. గోపాల్....కండక్టర్, ఎం. అరుణాదేవి.... కండక్టర్ వున్నారు. ఈ పదవీ విరమణకార్యక్రమానికి రీజనల్ మేనేజర్ ఎన్, సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య హాజరై పదవీ విరమణ పొందుచున్నఉద్యోగులకు సంస్థ తరఫున రిటైర్మెంట్ గిఫ్ట్, అభినందన పత్రములను అందజేశారు.ఈ సందర్భంగా సంస్థకు వారు చేసిన సేవలను అభినందించారు.మరో కార్యక్రమములో రీజనల్ మేనేజర్ కార్యాలయములో గతంలో రీజనల్ మేనేజర్ డ్రైవర్గా పనిచేసి ఫైర్ డిపార్ట్మెంట్లో డిప్యూటేషన్పై పనిచేస్తూ పదవీ విరమణపొందిన ఎం.ఎస్.ఆర్. రెడ్డి పదవీ విరమణ కార్యక్రమము నిర్వహించడము జరిగింది. రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి, ఎం. చంద్రయ్య, పర్సనల్ ఆఫీసర్ సంస్థ తరఫున బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులు, ఇతర రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది హాజరై రిటైర్ అవుతున్న డ్రైవర్కు అభినందనలు తెలియజేశారు.ఇదే విధంగా కరీంనగర్ - 1 డిపోలో జి. శుభవర్ధన్, సూపరింటెండెంట్, ఎన్. రవీం దర్, ఎలక్ట్రిషియన్, పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ ఐ. విజయమాధురి, సూపర్వైజర్లు వీరస్వామి, నజీర్ షేక్, ఇత ర సిబ్బంది పాల్గొని వారిని అభినందించారు.

## మార్కెట్ పాలక వర్గానికి మాజీ సర్పంచ్ ల సన్మానం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ సభ్యు లకు మండల మాజీ సర్పంచ్ లు బుధవారం సన్మానించారు. మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ తో పాటు డైరెక్టర్ లను సన్మానించారు. ఈ సంద ర్భంగా చైర్మన్, పాలక వర్గ సభ్యులు వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్య క్రమం లో మాజీ సర్పంచులు పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌ డ్, నేర్మా ట్ల మల్లేశం, కొత్తూరి శంకరయ్య ,యెన్నం మనోహర్,తోట్ల తిరు ప్ తి ?గజ్జెల మొగిలి,బత్తిని బుచ్చయ్య , కౌన్సి లర్ కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగ య్య పాల్గొన్నారు.

## వివాహాలు, విహార యాత్రలు, ఇతర శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు

**-ఆర్టీసీ కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న శ్రావణ మాసమును పురస్కరించుకొని వివాహాలు, విహార యాత్రలు, ఇతర శుభకార్యములకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇవ్వబడునని ఆర్టీసీ కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత తెలిపారు.కావున సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణమునకు ఆర్టీసీ కల్పిస్తున్న ఈ అవకాశమును రీజియన్లోని 11 డిపోల పరిధిలోని ప్రజలు సద్వినియోగము చేసుకొని ముందుస్తుగా బస్సులను బుక్ చేసుకోగలరని మనవి.మరిన్ని వివరముల కొరకు మీ సమీప డిపో మేనేజరును సంప్రదించగలరని తెలిపారు.డిపో మేనేజర్ ఫోన్ నెంబర్లు గోదావరిఖని 9959225922,హుస్నాబాద్, 995 9225930, హుజురాబాద్ 9959 225924, కరీంనగర్ - 1 9959 225920, కరీంనగర్ - 2 99592 25921, మంథని 995922 5923, జగిత్యాల 9959225925,కోరుట్ల 9959225928, మెట్పల్లి 9959225927, సిరిసిల్ల 9959225929,వేములవాడ9959225926....

## మిల్లర్లు సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**



కామారెడ్డి జిల్లాలోని రైస్ మిల్లర్లు అందరు సీఎం ఆర్ బియ్యాన్ని ఎఫ్సిఐ కి సకాలంలో అందించాలని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లు అందరితో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో తిరిగి ప్రభుత్వానికి అప్ప చెప్పవలసిందిగా కోరారు. 2023-24 డెలివరీలు 50% శాతం కంటే తక్కువ డెలివరీ చేసిన మిల్లర్లను సెప్టెంబర్ నెల వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. 2023-24 యాసంగి పంట యొక్క సీఎంఆర్ డెలివరీ కూడా త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. 2022-23 ఖరీఫ్ సీఎంఆర్ డిఫాల్ట్ మిల్లర్ ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈనెల 26 లోపు ప్రభుత్వానికి బియ్యం రూపంలో రూపంలో గానీ చెల్లించే వలెనని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లేనిచో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఆర్ఆర్ ఆక్ట్ కింద వారి ఆస్తులు జప్తు చేయబడతాయని హెచ్చరించారు. తహసిల్దార్, పౌరసరఫరాల అధికారులు అందరూ తమ పరిధిలోని మిల్లులన్నింటిని ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. సి డబ్ల్యూ సి ఎస్ డబ్ల్యూ సి గోదాములలో ని ఎఫ్సిఐ బోధన్, కామారెడ్డి అధికారులను డెలివరీ చేసిన సీఎం ఆర్ బియ్యన్ని వేగవంతంగా అన్లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శేఖర్ నాయక్, తాసిల్దార్, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ లింగం, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హానికర మొక్కలను తొలగించాలని కమిషనర్ కు వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో గతంలో నాటిన హానికర మొక్కలను తొలగించాలని విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జికె రైతు మిత్ర సమన్వయ సమితి లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే, శ్వాస కోస వ్యాధులను కలిగించే, భూగర్భ జలాలను అధికంగా తీసుకుని పర్యావరణానికి కీడు చేసే కోనో కార్పస్, ఏడాకుల చెట్లను తక్షణమే తొలగించి ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగి వీరభద్ర రావు, చందుపట్ల జనార్ధన్, గూడూరి స్వామి రెడ్డి, బత్తుల మనోజ్, పసుల స్వామి, కోటోజు జ్యోతి రాణి, బండ సంపత్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఋణమాఫీ రైతులు కొత్త రుణాలు పొందండి

**- ప్యాక్స్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి**

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, చొప్పదండి లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత రుణమాఫీ పథకంలో భాగంగా డబ్బులు విడుదల చేసిందని సంఘం సిఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి తెలిపారు.చొప్పదండి సంఘంలో 188 మంది రైతులకు మాఫీ డబ్బులు 1,81,53,621 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీ లో 450 మందికి 2,30,64,222 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కట్ ఆఫ్ తేదీ లోగా రైతులు 1161 మందికి గాను రెండు విడతల్లో 633 మందికి మాఫీ కావడం జరిగినది తెలిపారు.పంట ఋణం మాఫీ అయిన రైతులు ప్రతి ఒక్కరు తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి కోరారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**- పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం కార్యవర్గ సభ్యులు చైర్ పర్సన్ ను సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ దాసరి లావణ్య - ప్రవీణ్, ములస్తము లలిత- మునిందర్ , సీనియర్ నాయకుల గాజుల రాజేందర్ మేరు సాంఘ అధ్యక్షులు మల్లేశం కార్యవర్గ సభ్యులు పాల్గోన్నారు.

# స్వశక్తి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ -మైక్రో ఎంటర్ప్రైజెస్ విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు**

**-స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన సిరిసిల్ల**

**-ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించి, ఆర్థికంగా అభివృద్ధి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆదాయ వనరులు కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముందుగా వివరించారు. ప్రతి యూనిట్ ఏర్పాటు తీసుకోవాల్సిన చర్యలు, దీని వల్ల కలిగే లాభాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఉన్న మహిళా సంఘాలకు 500 కోట్ల రూపాయల రుణాలు అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలను చిన్నచిన్న వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు తమకు అందే రుణాలను వినియోగించి ఆదాయ వనరులను సృష్టించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, అదనపు డి ఆర్ డి ఓ శ్రీనివాస్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరిత డి ఓ కరీంనగర్ డైరీ డాక్టర్ జయకర్ పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఈ డి ఎస్ సి కార్పొరేషన్ స్వప్న డిడిఎం నాబార్డ్ దిలీప్ లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ జిఎం ఇండస్ట్రీస్ భారతి పిడిఎఫ్ శ్రీనివాస్ జోనల్ మేనేజర్ శ్రీనిధి రవికుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఫీవర్ సర్వే చేపట్టండి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరాన్ని అదుపు చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంటింటా డెంగ్యూ ఫీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి మండల వైద్యాధికారి అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియం mpo, ఎంపీడీవో, మండల వైద్యాధికారి, పీహెచ్సీ ఆశ వర్కర్ సూపర్వైజర్లతో, సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మండలంలో వారీగా సీజన్ వ్యాధుల పట్ల డెంగ్యూ కేసులపై మండల ప్రాథమిక ఆసుపత్రిలో నమోదైన డెంగ్యూ ఫీవర్ కేసులపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో కేసులు వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ఆశ వర్కర్ ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలని , గ్రామ పంచాయతీలు చెత్త ట్రాక్టర్లు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని డ్రైనేజీ శానిటేషన్ నిత్యం జరపాలని పంచాయతీ సెక్రెటరీ గ్రామాలు పరిశుభ్రత పై క్షేత్రస్థాయిలో మెరుగుపరచాలని సూచించారు. కొడిమ్యాల , కథలాపూరు , కిలాగడ్డ, పిహెచ్సిలు, 80 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే చేయాలని ఫీవర్ వచ్చిన వారికి తక్షణమే పరీక్షలు నిర్వహించాలని. డెంగ్యూ కేసులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో %వీూా%, అందరూ కచ్చితంగా పంచాయతీ సెక్రటరీలు సమయపాలన పాటించాలి ఆదేశాలు ఇచ్చారు. సమయానికి రాని పంచాయతీ సెక్రెటరీలపై సస్పెండ్ చేయాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, డిపిఓ, రఘువరన్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సమీయుద్దీన్ సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం

**- పుట్టిన బిడ్డకు వెంటనే తాగించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అధికారులు, సిడిపివోలు, మెడికల్ ఆఫీసర్లతో తల్లిపాల వారోత్సవాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామ గ్రామాన మహిళలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా తాగించాలని, ఆరు నెలల తర్వాత ఆహారం అదనంగా ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు వీలైనంత ఎక్కువ కాలం చిన్నారులకు ఇప్పించాలని, తల్లిపాలతోనే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. శుక్రవారం గ్రామసభల నిర్వహణపై మహిళలతో కలిసి అంగన్వాడీ సెంటర్ల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తల్లిపాల వారోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మెప్మా పీడీ రవీందర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి

**- పూర్తి అయిన వాటిని లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలి**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులు తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో జిల్లాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని మంజూరయ్యాయి.. ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు.. ఎన్ని పెండింగ్లో ఉన్నాయి. వాటి గల కారణాలు ఏంటి.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గతంలో జిల్లాకు 67 44 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4913 ఇండ్లకు అగ్రిమెంటు జరిగిందని చెప్పారు. ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణానికి వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తరచూ పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డీఓ పవన్ కుమార్ కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు, హౌసింగ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.



# అందుబాటులోకి గంజాయి టెస్టింగ్ కిట్లు

**- డ్రంకెన్ డ్రైవ్ తరహాలో గంజాయి టెస్టులు - నింధితులు నెరప్రవృతిని మార్చుకోవాలి**

**- ఆకస్మికంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య గంభీరావుపేట**



అందుబాటులోకి గంజాయి టెస్టింగ్ కిట్లు వచ్చాయని, డ్రంకెన్ డ్రైవ్ తరహాలో గంజాయి టెస్టులు నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ... జిల్లాలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాగాలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ %డ% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామన్నారు.గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు.



**- గంభీరావుపేట పోలీస్ స్టేషన్ రికార్డుల తనిఖీ..**

అనంతరం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రామ్మోహన్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తే ప్రత్యేక పార్టీ తప్పదు

**- ఏ పార్టీ అధికారంలో ఉన్న బీసీలను నిరంతరం అణచి వేస్తున్నాయి - కులగనన చేసే బాధ్యత బిసి ప్రజా ప్రతినిధులపై లేదా?**

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు అన్యాయమే తలపెడుతున్నాయని, ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకొక మాట మాట్లాడుతూ బీసీలను తరతరాలుగా మోసం చేస్తూనే ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు, బీసీలపై ఇలాగే మోసం చేస్తూ, వివక్షత చూయిస్తూ, అనిచివేస్తే బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్రంలో బీసీల కోసం ఒక రాజకీయ వేదికను తీసుకొస్తామని ఆయన వెల్లందించారు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి "సమగ్ర కులగనన సాధన యాత్ర" పేరుతో కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు సమగ్ర కుల గణన సాధన యాత్ర చేపట్టారు, పది జిల్లాలు, 17 రోజులపాటు కొనసాగిన యాత్ర ఈరోజు కరీంనగర్ జిల్లాకు చేరుకుంది. స్థానిక తెలంగాణ చౌక్ వద్ద సమగ్ర కుల గణన సాధన యాత్రకు వందలాదిమంది బీసీ శ్రేణులు డప్పు చెప్పులు, డోలు వాయిద్యాలు, బోనాల తో స్వాగతం పలికారు తెలంగాణ చౌక్ నుండి ర్యాలీగా బయలుదేరి రెవిన్యూ గార్డెన్ వరకు చేరుకొని కులగనన సాధన యాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే సమగ్ర గులగనను చేపట్టి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి





డిక్లరేషన్ పేరుతో ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడిచిన సమగ్ర కులగనునకు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం బీసీలను మోసం చేయడమే అన్నారు, సమగ్ర కులగనన చేసి బీసీ రిజర్వేషన్లను పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో సమగ్ర కులగనన చేసి అందరికీ జనాభా దామాషా ప్రకారం భాగస్వామ్యం కల్పిస్తామని చెబుతుంటే రాహుల్ గాంధీ పేరుతో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కులగలనను చేయాలని ఆలోచించకపోవడం దారుణం అన్నారు.

కులగణన చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిసి మంత్రులు తీసుకోవాలని, ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఆ బాధ్యత తీసుకొని బీసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కోరారు. సమగ్ర కులగన చేయకపోతే దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఇంకా ఉధృతం చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు చేపట్టి, ఆగస్టు 9వ తేదీన ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు అవసరమైతే రాహుల్ గాంధీని కలిసి కులగనన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన ఆవశ్యకతను ఆయనకు చెప్తామని ఆయన అన్నారు. ఆగస్టు చివరి వారంలో సమగ్ర గుణగణ చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో లక్ష మందితో బీసీ కులగలనన మార్చ్ ను నిర్వహించి హైదరాబాద్ ను దిబ్బందిస్తామని ఆయన హెచ్చరించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న బీసీలకు అన్యాయం చేయడంలో పోటీ పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు, కేంద్ర బడ్జెట్లో బీసీలకు 0.1% నిధులు కేటాయిస్తే రాష్ట్ర బడ్జెట్లో 60 శాతం ఉన్న బీసీలకు మూడు శాతం నిదులు కేటాయించి బీసీలను తీవ్ర నిరాశ గురి చేశానని ఆయన ఆరోపించారు.

బీసీలను ఇదేవిధంగా అనిచవేస్తే బీసీలు రాజకీయ తిరుగుబాటు చేస్తారని బీసీలు రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగి యాసించే స్థాయి నుండి రాజకీయాలను శాసించే శక్తిగా రాజకీయ అధికారాన్ని అష్టగసం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వాలు విస్మరించడం మంచిది కాదని, బీసీలను నిర్లక్ష్యం చేస్తే అంతిమంగా తిరుగుబాటు మొదలవుతుందని ఆయన అన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుని కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం భారీ గజమాలతో సత్కరించారు మీసాల గణేష్ బృందం కళాకారుల ఆటపాటలతో సభ హోరెత్తింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,కుదారపు గణేశ్ చారి,రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, బాలగోని బాల్రాజ్ గౌడ్, శేఖర్ సగర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్,విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు టి.విక్రమ్ గౌడ్,జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్ కనకాల,రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్,జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజూ రాకేష్ చారి, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్,వరాల జ్యోతి, జిఎస్ ఆనంద్,మాచర్ల అంజయ్య , రంగు సంపత్,గంగిపెల్లి అరుణ,గాజుల నాగరాజు, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ విచ్చేయగా సంఘ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం చెదలు సత్యనారాయణ బోనం ఎత్తుకున్నారు. సంఘ సభ్యులుకలిసి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా పోతరాజుల విన్యాసాలు ,డప్పు చప్పుల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాన్ని తీసుకెల్లి అమ్మవారికి నైవేద్యంగా మొక్కులు చెల్లించుకున్నారు .ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా సంఘం ఉపాధ్యక్షులు బండారి శంకర్, కోరుట్ల పట్టణ మున్నూరు కాపు సంఘాల అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి ,సంఘ గౌరవ అధ్యక్షులు కాసుల గంగారెడ్డి, బాలాజీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నీలి శ్రీనివాస్ ,సంఘ కార్యదర్శి అమరేందర్, కిరణ్, రాజ లింగం ,శ్రీధర్, రాజేష్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, నాయకులు నర్సయ్య, భూమయ్య ,రమేష్, సత్యనారాయణ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అసలైన రైతుకు ఋణ మాఫీ అందలేదని ఆగ్రహం

**సూర్య ముస్తాబాద్**



అసలైన రైతుకు, రైతు రుణమాఫీ అందడము లేదని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు ఆంజగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలైన రైతుకు రుణమాఫీ కావట్లేదని సాంకేతిక లోపాల వల్ల,ఆధార్ కార్డు,పాస్ బుక్ లో పేరు తప్పుగా వున్న%శీ%దు వల్ల అసలైన రైతులకు రుణమాఫీ కావడం లేదని ఎద్దు ఏడ్చిన ఏవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు లేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం పై బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమములో బీజేపీ మండల కార్యదర్శి సౌల్లా క్రాంతి,కళ్యాణ్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య ,వేములవాడ**



తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు...ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారిశుధ్య కార్మికులకు రెన్ కోట్ ల పంపిణి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవ పూర్ గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం డి ఎల్ పి వో వేణు గోపాల్ రెన్ కోర్టు లను పంపిణి చేసారు. ఈ సందర్భంగా డి ఎల్ పివో వేణు గోపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, పరిశుభ్రత పై అవగాహనా కల్పించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి కార్మికుడు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపివో ఫయాజ్ అలీ, పంచాయతీ కార్యదర్శి తూముల రవి, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శివాజీ యూత్ నాయకుడు రక్త దానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ఛత్రపతి శివాజీ యువసేన మాజీ మండల అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్ బుధవారం రక్త దానం చేసాడు. గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో మాడిశెట్టి స్వామి అనారోగ్యం కారణంగా ఏం రక్తం అవసరం అయ్యింది. అత్యవసర సమయంలో శేఖర్ ను సంప్రదించగా ఆయన రక్తదానం చేయడం జరిగింది.

## తెలంగాణ కళావేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా దబ్బేట పుష్పలత

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భం లో సాంస్కృతిక ఉద్యమాన్ని తన ఆటపాట ద్వారా ప్రజ ల్లోకి తీసుకవెల్లడంలో ప్రముఖ పాత్ర పోషించిన పెద్దప ల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన దబ్బేట పుష్పలతను తెలంగాణ కళావేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి జవ్వాజి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కాటేపాక శంకర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోట మహేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ కళా వేదిక సంఘం బలపడడం కోసం అహర్నిశలు పనిచేస్తానని దబ్బేట పుష్పలత తెలిపారు.

## సింగరేణి సేవా సమితి కోర్సుల ఫ్యాకల్టీలకు ఇంటర్వ్యూ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కుట్టు మిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇచ్చుట కోరకై ఫ్యాకల్టీ సభ్యులకు బుధవారం ఆర్జీ-2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూ కి ఎస్ఓటు జీఎం ఎన్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యుల విద్యార్హతలు, అనుభవం, వారు నేర్పబోవు కోర్సులకు సంబంధించిన సర్టిఫికెట్స్ మరియు కోర్సులకు సంబంధించిన ఇతర వివరాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ ఇంటర్వ్యూ లో 23 మంది ఫ్యాకల్టీ సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిజిఎంలు మురళీకృష్ణ (ఐఈడీ), వెంకట రామచంద్ర(ఫైనాన్స్), అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, మరియు డివైపిఎం ఎన్.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## బోనాల జాతరలో కాలనీవాసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ జోన్-1 లో శ్రీ దుర్గా గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు బోనాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావేటి పాండు, అల్లిపు కుమారస్వామి, గంటకోట వెంకటేష్, ప్రేమ్ కుమార్, కండే అజయ్, సందీప్, సుద్దాల శ్రీకాంత్, రాకేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## - మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్



**సూర్య మంథని**

విధుల్లో చేరిన నాటి నుండి సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ప్రతి ఉద్యోగి కి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని, పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆయు, ఆరోగ్యాలతో ఆనందంగా గడపాలని మంథని ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ అన్నారు. టిజిఎస్ ఆర్టిసి లో అసిస్టెంట్ డిపో క్లర్కుగా పనిచేస్తున్న ముద్దసాని లక్ష్మీనారాయణ (ఎమ్మెల్ నారాయణ) బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు ఎమ్మెల్ నారాయణ దంపతులను ఘనంగా సత్క రించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మంథని ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సమాఎ ేశంలో బస్సు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీజీఎస్ఆర్టిసిలో గత 34 ఏళ్లుగా డ్రైవర్ గా ఇలాంటి మచ్చ లేకుండా పనిచేసి ఏడీసీగా పదోన్నతి పొంది మంథని డిపోలోనే పనిచేస్తూ ఎమ్మెల్ నారాయణ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించిన ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అని అన్నారు. తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, తోటి సిబ్బందితో స్నేహ భావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. ప్రజలను సురక్షితంగా గమ్యాలకు చేర్చేందుకు ఆర్టీసీ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, సూపర్ఇంటిండెంట్ ప్రసన్న కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ శ్రీనివాస్, విటిపిఐఎస్ దండే సదానందం, ఏడీసీలు డిఎస్ రావు, ఎస్ రాజేందర్, ఎస్టీఐ గోపాల్, కార్మికులు కేకే రెడ్డి, వేల్పుల వెంకటస్వామి, దుబ్బాక దేవేందర్, ఎస్ ఎస్ నారాయణ, ఈసంపల్లి మల్లయ్య, పంజాల కుమార్, గుర్రాల కృష్ణ, ఈ రవికుమార్, ఆర్ మొండయ్య, ఈ శ్రీనివాసు లతోపాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇద్దరు జీఎంలకు అదనపు బాధ్యతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఇద్దరు జీఎంలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ బుధవారం యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది సేఫ్టీ జిఎం కే.గురవయ్య పదవీ విరమణ పొందగా, ఆయన స్థానంలో ఆర్%డ%డీ జీఎం ఎండీ సుభాని కి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్విరాన్మెంట్ జీఎం జే.వి.ఎల్.గణపతి పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో జీఎం (పీపీ) కే.సాయిబాబా కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## డీసీహెచ్ఎస్‌గా డాక్టర్ పంతగాని పెంచలయ్య

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని ఆసుపత్రుల సమన్వయ అధికారిగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పంతగాని పెంచలయ్య బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. పెంచలయ్య సర్జన్ గా మంచి గుర్తింపు పొంది, రికార్డు స్థాయిలో ఆపరేషన్లు చేసిన అనుభవం కలిగిన డాక్టర్ గా ప్రజల్లో ఆదరణ పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ పంతగాని పెంచలయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలి పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను పెంచలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

### చెత్త ట్రాక్టర్ రాక ఇబ్బంది పడుతున్నా రత్నంపేట గ్రామ ప్రజలు

## - గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది

**సూర్య బోయినపల్లి.**

బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో గత పదిరోజుల నుంచి గ్రామంలో చెత్త ట్రాక్టర్ రాకపోవడం వల్ల గ్రామస్తులు చెత్తను ఎక్కడ పోయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ని చెత్త ట్రాక్టర్ గ్రామంలోని రావడంలేదని గ్రామస్తులు గురజాల శ్రీధర్ అడుగగా గ్రామపంచాయతీలో డబ్బులు లేవని సమాధానం ఇచ్చారనీ పరిపాలన పర్యవేక్షణ లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం, పూర్తిగా లోపించింది. చెత్త పేరుకుపోవడంతో గ్రామంలో జ్వరాల బారిన పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిలోకి వచ్చారని ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి దృష్టి పెట్టి, గ్రామస్తులు సమస్యలతో ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడిగా శ్రీధర్ విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## ఈనెల 7,8,9,న చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య శంకరపట్నం**

మండలం లో మాల మహానాడు నాయకులు గరిగే ప్రభాకర్ నాయకత్వం లో చలో ఢిల్లీ కరపత్ర లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ .. మాట్లాడారు. మాలల అభ్యున్నతి ఐక్యత తెలియజేయడానికి ఈనెల 7 ,8 ,9 ,తేదీ నాడు ఢిల్లీలో నిర్వహించే సామాజిక చైతన్య దీక్షలు కార్యక్రమం శంకరపట్నం మండలం మాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ప్రచార కార్యదర్శి తాళ్ల వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ తోగరు స్వామి, నాయకులు సొల్లు బాబు, ముద్దమల లక్ష్మి, కొంద్రా మమత, జక్కుల బాబు, గూడ కిష్టయ్య, నీరటి రవీందర్, ముక్క రవి, నారాయణ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత రుణమాఫీపై రైతులు హర్షం

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలము అనంతపల్లి గ్రామంలో రెండో విడత రైతు రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా జాగిరి వెంకటేష్ ,గ్రామ శాఖ నేరెళ్ల పద్మ మునిందర్ , రైతులు మాజీ వార్డ్ నెంబర్ తిరుపతి, కుమ్మరి మొండి, రాములు ,గంగాధర ,రాజయ్య, జలంధర్, మురళి ,అంజయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ ఢీ కొనడంతో యువకుడు పరిస్థితి విషమం

**సూర్య సుల్తానాబాద్**

క్రేను ఢీకొని ఓ యువకుడు అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంఘటన సుల్తానాబాద్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బంధువుల కథనం ప్రకారం వరంగల్ ప్రాంతానికి చెందిన కుంటమల్ల గణేష్ అనే యువకుడు బొలెరో వాహనం నడిపించుకుంటూ జీవనం సాగిస్తాడు. బుధవారం గణేష్ బొలెరో వాహనం లోడుతో మంచిర్యాలకు వెళుతుండగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి స్టేజి వద్ద తన వాహనాన్ని ఆపి లోడ్ కవర్ సరిదిద్దుకుంటున్న క్రమంలో వెనుక నుండి వస్తున్న గర్రెపల్లి కి చెందిన క్రేను ముందుభాగం గణేష్ తలకు తాకడంతో తలకు తీవ్ర గాయాలై చెవుల నుండి రక్తస్రావం కావడంతో స్థానికులు కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## నూతన ఎస్ఐ కే.రవికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య శంకరపట్నం**

కేశవపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన రవిని బుధవారం మర్యాదపూర్వకంగా స్టేషన్లో కలిసిన కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగని బసవయ్య ,రవికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగట్టు దేవాలయ చైర్మన్ ఉపగల్ల మల్లారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు నాంపల్లి తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి రాజయ్య బండారి తిరుపతి మహమ్మద్ షారుక్ పురెల్ల ప్రశాంత్ మహమ్మద్ ఇసముద్దీన్ గుడిశాల శ్రీకాంత్ రాజు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**సూర్య రుద్రంగి**

పౌర హక్కుల దినోత్సవం పురస్కరిం చుకొని రుద్రంగి మండలం అడ్డా బోర్ తండా గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఆర్ఐ నవీన్ ఆధ్వర్యంలో బుధవారం అధికారులు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ గారి ఆదేశానుసారము పౌరహ క్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని, భారతరాజ్యాంగం ప్రజలంద రికి సమానమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

## అప్పుల బాధతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల తండాకు చెందిన (45)అనే వ్యక్తి బుధవారం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల ఇల్లు కట్టడంతో అప్పుల బాధకు మనస్తాపం చెందాడు. సంవత్సరం క్రితం తన కొడుకు గల్ఫ్ దేశం లో మృతి చెందాడు. కొడుకు చనిపోయిన బాధ ఒకవైపు అప్పుల బాధ మరోవైపు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై మానసికంగా కృంగిపోయాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన జిల్లా శంకరయ్య (52) బైక్ పై నుండి పడి మృతి చెందాడు. చొప్పదండి ఎస్ ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాలు ప్రకారం వెదురుగట్ట కు చెందిన శంకరయ్య ఆటో నడుపుకుంటూ, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు.కాగా జులై 30న సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని మోటార్ సైకిల్ ఇంటికి వస్తుండగా పాత ఎల్లమ్మ గుడి వద్ద కు రాగానే అతను నడుపుతున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడిపోయి తలకు రక్త గాయం అయింది.వెంటనే అంబులెన్స్ లో హాస్పిటల్ కి తీసుకు వెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. శంకరయ్య భార్య జిల్లల రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిపారు.

## కేశవపట్నం నూతన ఎస్సైగా కె.రవి బాధ్యతలు స్వీకరణ

**సూర్య శంకరపట్నం**



కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా కే రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇప్పటి దాక ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ పాకాల లక్ష్మణ్ రెడ్డి కరీంనగర్ బదిలీ పై వెళ్లగా జిల్లా కరీంనగర్ టు టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై వచ్చినట్లు తెలిపారు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం గుట్కా,గంజాయి, నిషేధిత మత్తు పానీయాలు, ఎవరైనా విక్రయిస్తే వారి సమాచారాన్ని నేరుగా పోలీసులకు అందజేసి సమాజానికి తమ వంతు కృషి చేయాలన్నారు. తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే ఎంతటి వారైనా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## మహోదయ ఇంగ్లీష్ మీడియంలో పోచమ్మ బోనాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం రోజున పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలు వండి వివిధ వేషాధారణలో బోనాలను ఊరేగింపుగా తీసుకొని పోచమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా పడాలని అమ్మవారిని కోరుకున్నారు. పోచమ్మ బోనాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పోతరాజుల విన్యాసాలు చూపరులని ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ కృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు, పండగలు వాటి విశిష్టతల పట్ల విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగలి కవిత, పాహిమా, ప్రియాంక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.